క్లుప్తంగా

20 లీటర్ల సారా స్వాధీనం

సరుబుజ్జిలి: మండలంలోని సవళాపురం జంక్షన్ వద్ద 20 లీటర్ల నాటుసారా పట్టుబడినట్లు ఎస్ఈబీ సీఐ సునీల్ కుమార్ బుధవారం తెలిపారు. చిగురువలస గ్రామానికి చెందిన దానాల వినోద్ పట్టుబడినట్లు చెప్పారు. మరో వ్యక్తి దానాల రాము పరారీలో ఉన్నట్లు తెలిపారు. పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది వైకుంఠరావు, హేమసుందర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

దేశ సేవకు అంకితం కావాలి



యువతకు అవగాహన కల్పిస్తున్న కోర్స్ డైరెక్టర్ రమణ

సరుబుజ్జిలి: యువత దేశ సేవకు సిద్ధంగా ఉండాలని ఆర్మీ పిలుస్తోంది ఆర్గనైజేషన్ డైరెక్టర్ బి.వి.రమణ అన్నారు. మండలంలోని రొట్టవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ఆర్మీ రంగంపై యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్మీలో చేరడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రతాలు



వ్రతాల్లో పాల్గొన్న మహిళలు

నరసన్నపేట: స్థానిక చిత్తిరి వీధిలోని సాయి మందిరంలో బుధవారం సామూహికంగా సత్య నారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. 56 మంది మహిళలు వ్రతాల్లో పాల్గొనట్లు మందిరం కన్వీనర్ నాగేశ్వరరావు తెలిపారు.

పరామర్శ..



సుబ్బారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: పాతపట్నం మేజర్ పంచాయతీ శ్రీనగర్‌కు చెందిన పెద్దింటి సుబ్బారావు ఇటీవల మృతి చెందారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి సుబ్బారావు కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. సుబ్బారావు కుమారులు అప్పారావు, శ్రీనివాసరావుకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ప్రధాన కార్యదర్శి జి.రాము, పార్టీ నాయకులు నూలు బుజ్జి, వరదరాజులు, సుందరరావు, భాస్కరరావు, నాగేష్ ఉన్నారు.

ఈఓగా బాధ్యతల స్వీకరణ



ఈఓ చిన్నారావును అభినందిస్తున్న సచివాలయ సిబ్బంది

నరసన్నపేట: నరసన్నపేట మేజరు పంచాయతీ ఈఓగా నియమించిన సవర చిన్నారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు అభినందించారు. అనంతరం ఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు.

ఏఎంసీ వైస్ చైర్మన్‌కు సన్మానం



ఏఎంసీ వైస్ చైర్మన్‌ను సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సారవకోట: జలుమూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితులైన మండలంలోని బొంతు గ్రామానికి చెందిన బొంగు కొండయ్యను బుధవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ ఆధ్వర్యంలో సన్మానించారు. జలుమూరు మండలానికి చెందిన పార్టీ నాయకుడు తవిటి నాయుడును ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, సర్పంచ్ శంకరబాబు, పార్టీ నాయకులు తేజేశ్వరరావు, భరణి పాల్గొన్నారు.

నేడు కొత్తూరులో గడపగడపకు మన ప్రభుత్వం

కొత్తూరు: కొత్తూరులో గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి నిర్వహించనున్నారు. ఈ మేరకు సచివాలయ మండల కన్వీనర్ గండివలస ఆనందరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మెట్టూరు బిట్-1 నుంచి బైక్ ర్యాలీ కొత్తూరు వరకు ఉంటుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం



పొందూరు: నరసాపురంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



కొత్తూరు: సిరుసువాడలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: సిరుసువాడలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే రెడ్డి శాతి, వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

పొందూరు: గ్రామాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని నరసాపురం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరిస్తూ, సమస్యలు తెలుసుకున్నారు. బడుగు, బలహీన వర్గాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువ చేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. పథకాలు కోసం ఎవరికి ఎటువంటి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లాన సూర్యారావు, పొందూరు పట్టణ అధ్యక్షుడు గాడు నాగరాజు, సర్పంచ్ మజ్జి శైలజ, నాయకులు రౌతు పాపినాయుడు, ఈశ్వరరావు, పిన్నింటి దుర్గారావు, కలిశెట్టి ప్రసాద్ నాయుడు, పొన్నాన సురేష్, పిన్నింటి అప్పన్న భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ విప్లవం..

కొత్తూరు: అర్హులు అందరికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. సిరుసువాడలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సంక్షేమ పథకాల వల్ల ప్రతీ కుటుంబం ఎంత మొత్తం లబ్ధిపొందిందన్న వివరాలు ఉన్న కరపత్రాల అందజేశారు. టీడీపీ ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలు జన్మభూమి కమిటి సభ్యులకు, టీడీపీ కార్యకర్తలకు తప్ప.. పేదలకు అందలేదన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ వచ్చిన నుంచి గ్రామ వలంటీర్ల ద్వారా అవినీతి రహిత పాలన అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి పంకజదాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కామక వ్యతి, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి పంకజ దాస్ కుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, మండల కార్యదర్శి మఠం పూర్ణ, పార్టీ నాయకులు జి.రామారావు, గండివలస ఆనందరావు, కుంచాల రత్నాలు, లోతుగెడ్డ తిరుపతిరావు, వనుము లక్ష్మీనారాయణ, చల్లా రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపలో సంక్షేమం..

జలుమూరు: అర్హులందరికీ సంక్షేమం అందించి, ఇంకా అర్హత ఉంటే వారికి కూడా పథకాలు అందించడమే గడపగడపకు మన ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ అన్నారు. బుధవారం అక్కురాడ పంచాయతీలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు జగనన్నను దీవించి మరోసారి సీఎంను చేయాలని కోరారు. ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, చల్లవానిపేట సొసైటీ అధ్యక్షులు పి.రాజప్పలనాయడు, సర్పంచ్ చల్ల రామూర్తినాయుడు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దామ మన్మధరావు, మండల సలహాదారు పైడి విఠల్‌రావు, పి.పిజయ్, మాజీ ఎంపీటీసీ వాన శ్రీనివాసరావు, కర్రి అయ్యప్ప యాదవ్, కోన దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ సందర్శన



లక్ష్మీనారాయణను అభినందిస్తున్న మోడల్ స్కూల్ సిబ్బంది

పోలాకి: ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్‌ను సర్వశిక్ష అభియాన్ ఏఎంఓ గుంట లక్ష్మీనారాయణ బుధవారం సందర్శించారు. గతంలో ఇక్కడ అధ్యాపకునిగా పనిచేసిన లక్ష్మీనారాయణకు ఉద్యోగోన్నతి రావటంపై పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ, సిబ్బంది సన్మానించారు. మోడల్ స్కూల్‌లో నూతనంగా ప్రభుత్వం చేపట్టిన పలు సంస్కరణల గూర్చి సిబ్బందికి ఏఎంఓ వివరించారు. విద్యార్థులతో మాట్లాడి వసతులు, విద్యా బోధన, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ప్రాజెక్టు మేనేజర్ ధనుంజయ

జలుమూరు: ప్రకృతి వ్యవసాయంతో (ఏటీఎం పద్ధతి) ఆదాయం వస్తుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ అడిషనల్ మేనేజర్ ధనుంజయ అన్నారు. బుధవారం యలమంచిలిలో రైతు శిమ్మయ్య వ్యవసాయ క్షేత్రంలో సాగు చేస్తున్న పంటలను పరిశీలించి అవగాహన కల్పించారు. ఇందులో వివిధ రకాలైన కూరగాయల పంటలు సేంద్రియ ఎరువుతో పండించడమే కాకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు కచ్చితంగా పాటిస్తున్నారన్నారు. మాస్టర్ ట్రైనర్ రమణ, మోడల్ మేకర్ డి.జ్యోతి, జగదీశ్వరరావు, అమరావతి పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలన సువర్ణయుగం

- వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ధర్మాన పద్మప్రియ

జలుమూరు: రాష్ట్రంలో అన్ని వర్గాల్లోని పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సువర్ణయుగంలా ఉందని వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ అన్నారు. అక్కురాడలో రూ.46 లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందించేందకు సీఎం జగన్ సచివాలయ వ్యవస్థ తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, చల్లవానిపేట సొసైటీ అధ్యక్షుడు పి.రాజప్పలనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, స్థానిక సర్పంచ్ చల్ల రామూర్తినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్



జోనల్‌స్థాయి క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న చిరంజీవినాగ్

ఆమదాలవలస రూరల్: క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండలంలో తొగరాం గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన జోనల్ స్థాయి ఉన్నత పాఠశాలల క్రీడా పోటీలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోనల్ స్థాయిలో రెండు నియోజకవర్గాలకు చెందిన పాఠశాలల విద్యార్థులకు ఈ క్రీడాపోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఇందులో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో నైపుణ్యం కలిగిన వారికి ఉద్యోగ నియామకాల్లో అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, ఎంపీటీసీ సభ్యుడు తమ్మినేని చంద్రశేఖర్, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దళారులను నమ్మవద్దు



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

జలుమూరు: ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరూ దళారులను నమ్మి మోసపోవద్దని జిల్లా పౌర సరఫరాల మేనేజర్ కె.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జలుమూరు ఎంపీడీఓ కార్యాలయంలో ధాన్యం కొనుగులుపై వీఏఓలు, సాంకేతిక సిబ్బందితో మాట్లాడారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం నాణ్యత చూసే యంత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. సివిల్ సప్లయ్ డీటీ గణేష్, ఏఓ కె.సురేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేస్తాం

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: బొత్తాడసింగిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట:

రైతులు పండించి ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేస్తామని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని బొత్తాడసింగి గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ఏడాది ధాన్యం కొనుగోలులో నిర్దేశిత లక్ష్యం లేదన్నారు. ఎన్ని ధాన్యం అయినా కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం విక్రయించి పూర్తి మద్దతు ధర పొందాలన్నారు. ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, కొత్తూరు డివిజన్ వ్యవసాయ శాఖ ఏడీ బి.రాజశేఖర్, ఎంపీడీఓ ఆర్.కాశీప్రసాద్, ఏఓ పైడి లతశ్రీ, సర్పంచ్ ఈగల భవాని, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, కార్యదర్శి ఇంటి సింహాచలం, పార్టీ నాయకులు బొడ్డేపల్లి చిట్టిబాబు, చెట్టు రాము, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

అంబావల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

హిరమండలం: హిరమండలం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పరిధిలోని అంబావల్లి రైతు భరోసా కేంద్రంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఖరీఫ్‌లో పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. దళారుల బారిన పడి మోసపోవద్దన్నారు. ఏఓ బి.సంధ్య, ఎంపీడీఓ బి.శైలజ, తహసీల్దార్ బి.మురళీమోహన్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకటరామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, ఎంపీటీసీ సభ్యురాలు లుకలాపు సావిత్రమ్మ, సచివాలయ కన్వీనర్ శిమ్మ తేజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్ర భవిష్యత్

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం పలు సచివాలయాల పరిధిలో నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతీ సచివాలయం పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలిపే డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కొత్తూరు: కుంటిభద్రలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: తొగరాంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న సర్పంచ్ తమ్మినేని వాణీసీతారాం



బూర్జ: పాలవలసలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



సరుబుజ్జిలి: కొండవలసలో అభివృద్ధి పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



నరసన్నపేట: చిక్కాలవలసలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



పోలాకి: ఈదులవలసలో మాట్లాడుతున్న మండల పరిషత్ సలహాదారుడు ముద్దాడ బైరాగినాయుడు



జలుమూరు: అక్కురాడలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



పోలాకి: మబగాంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎల్.ఎన్.పేట: బొత్తాడసింగిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస: మెట్టక్కివలసలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న నాయకులు



హిరమండలం: అంబావల్లిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

- ఆర్ఐఓ దుర్గారావు



మాట్లాడుతున్న ఆర్ఐఓ దుర్గారావు

నరసన్నపేట:

విద్యార్థులకు ఇంటర్‌మీడియెట్ కీలకమైన దశ అని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆర్ఐఓ దుర్గారావు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు కెరీర్ ఫేర్ పేరిట స్థానిక స్వచ్ఛంద సంస్థ ఎస్‌వీసీటీ, భవిష్యత్ పబ్లిక్ ట్రస్టులు సంయుక్తంగా శిక్షణ శిబిరాన్ని బుధవారం నిర్వహించాయి. దీనిని వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ ప్రారంభించారు. విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన సూచనలు, సలహాలతో ఎస్‌వీసీటీ ముద్రించిన పుస్తకాన్ని ఆర్ఐఓ, డీవీఈఓలతో కలిసి పద్మప్రియ ఆవిష్కరించారు. ఆర్ఐఓ మాట్లాడుతూ చదువుతోపాటు స్కిల్స్‌ను అభివృద్ధి ఎంతో అవసరమన్నారు. డీవీఈఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో శిక్షణ ఇచ్చేందుకు ఎస్‌వీసీటీకి అనుమతి లభించినట్లు తెలిపారు. పద్మప్రియ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. డీఈఓ వెంకటేశ్వరరావు, భవిష్యత్తు పబ్లిక్ ట్రస్టు సీఈఓ విజయకృష్ణ, ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, డాక్టర్ అరవింద్, ప్రిన్సిపాల్ నారాయణస్వామి, వ్యవసాయ సలహా మండలి జిల్లా అధ్యక్షుడు శిమ్మ నేతాజీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జ్యోతీ ఫ్రెడరిక్, సదాశివుని కృష్ణ, ఎస్‌వీసీటీ ప్రతినిధులు కోరాడ రవి, రమేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

హిరమండలం: మండలంలోని పదో తరగతి చదువుతున్న ప్రతిభ గల విద్యార్థులకు విశాఖపట్నానికి చెందిన జుత్తు జగ్గన్న మెమోరియల్ ట్రస్టు అధ్యక్షుడు వై.సింహాచలం స్టడీ మెటీరియల్‌ను సమకూర్చారు. ఆల్ ఇన్ వన్ తెలుగు, ఇంగ్లిష్ మీడియం గైడ్స్‌ను ఎంఈఓలు కె.రాంబాబు, టి.షన్ముఖరావు ఆరు ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు గురువారం అందజేశారు.